క్లుప్తంగా

ఆర్థికసాయం



ఏటూరునాగారం : మండల కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన పానెం రాంబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ప్రదీప్‌రావుతో ఆర్థికసాయం శనివారం అందజేశారు. ఆర్థికసాయం అందజేసి ఆదుకున్నందుకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు.

అవార్డు ప్రదానం



వెంకటాపురం(కె): మండల కేంద్రానికి చెందిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్‌కు శనివారం ఇంటర్నేషనల్ వైశ్యాస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరబాద్‌లోని ముషీరాబాద్ వైశ్య హోల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెస్ట్ రక్తదాత, మోటివేటర్ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్ చేతుల మీదుగా సాయి ప్రకాష్‌కు అందజేశారు.

రుణమాఫీని బ్యాంకు ద్వారా పొందండి

వాజేడు: తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ డబ్బులను రైతులు బ్యాంకుకు వెళ్లి తీసుకోవచ్చని స్థానిక వ్యవసాయాధికారి గుంటుక నర్సింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయినందున రెన్యూవల్‌కు సంబంధించిన పత్రాలైన ప్రస్తుత అడంగల్, బ్యాంకు ఖాతాపుస్తకం, ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం సమర్పించి రుణమాఫీ మొత్తాన్ని తీసుకోవచ్చన్నారు. రైతుబీమా పోర్టల్ ఓపెన్ అయినందున కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు వచ్చిన రైతులు జూలై 30 వరకు ఏఈఓల వద్ద నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.

30లోగా రైతుబీమా చేయించుకోవాలి

వెంకటాపురం(కె) : ఈ నెల 30లోపు కొత్తగా పాస్‌బుక్ పొందిన రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి రైతు బీమా చేయించుకోవాలని శనివారం మండల వ్యవసాయ అధికారి గుంటక నర్సింహారావు తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకంతో పాటు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లను కార్యాలయంలో అందజేయాలని సూచించారు. రైతులకు రుణమాఫీ అయినందున రైతులు సంబంధిత బ్యాంకుకు వెళ్లి రెన్యూవల్‌కు సంబంధించిన ప్రతులను, అడంగల్ పహాని పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు అందజేసి రుణమాఫీలో వచ్చిన సొమ్ములను తీసుకోవాలని పేర్కొన్నారు.

ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

కన్నాయిగూడెం: మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల పేర్లతో హెచ్చరిక బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలోని దొంగల గుట్టవాగు, బుట్టాయిగూడెం వాగులతో పాటు మరికొన్ని వాగుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎవరు వరదల వైపు రాకుడదని భారీ వర్షాలు కురుస్తున్నందున ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని, వరద ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో దిగరాదని ఏర్పాటు చేశారు.

నేడు గురుపౌర్ణమి వేడుకలు



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు. ఉదయం అర్చనలు, అభిషేకాలు, మధ్యాహ్నం హారతి ఉంటుందన్నారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల్లోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబాను దర్శించుకోవాలని ఆయన కోరారు. ఆలయాన్ని సర్వంగా సుందరంగా అలంకరించారు.

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

ములుగు జిల్లాలోని పలు మండలాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు వరద నీరు వాగుల్లోకి చేరి వాగులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ముందస్తు జాగ్రత్తగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వాజేడు: నీట మునిగిన పొలం



వాజేడు: తూమును ఏర్పాటు చేయిస్తున్న అధికారులు



వెంకటాపురం(కె): ఉధృతంగా ప్రవహిస్తున్న కంకల వాగు



వాజేడు: ఉధృతంగా ప్రవహిస్తున్న కొంగాల వాగు



కన్నాయిగూడెం : ఉధృతంగా ప్రవహిస్తున్న అనుమంతిని వాగు

ప్రమాదాల నివారణకు చర్యలు



ములుగు రూరల్ : ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రవీందర్

● ములుగు డీఎస్పీ రవీందర్

ములుగు రూరల్ : ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని పందికుంట, మల్లంపల్లి గ్రామాల్లో ప్రమాద సంఘటన స్థలాలను సీఐ శంకర్, వెంకటేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రమాద ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్టిక్స్, సైన్ బోర్డులు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని అన్నారు.

ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్న వాగులు

వెంకటాపురం(కె): మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు వరద నీరు వాగుల్లోకి చేరి వాగులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. మండల పరిధిలోని కంకలవా గు, రాచపల్లి వాగులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

చెట్టును తొలగించిన పోలీసులు

మంగపేట: మండలంలోని కొత్తమల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏటూరునాగారం-బుర్గంపాడు ప్రధానరోడ్డుపై అడ్డంగా పడిన చెట్టును స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి తన సిబ్బందితో కలిసి తొలగించారు. శుక్రవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి శనివారం తెల్లవారు జామున భారీ వేపచెట్టు కూలి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో మణుగూరు వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న ఎస్సై హుటాహుటిన తన సిబ్బందితో వెళ్లి జేసీబీ సాయంతో రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టును తొలిగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



ఏటూరునాగారం: చెట్టు కొమ్మను తొలగిస్తున్న ఎస్సై తాజొద్దీన్



మంగపేట: రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టును తొలిగిస్తున్న పోలీసులు

నేలకూలిన భారీ వృక్షం

ఏటూరునాగారం: ఏటూరునాగారం-చిన్నబోయినపల్లి 163 జాతీయ రహదారిపై రోడ్డుకు అడ్డంగా వర్షాలతో భారీ వృక్షం నేలకూలింది. సమాచారం అందుకున్న ఎస్సై తాజొద్దీన్ చెట్టు కొమ్మకు తాడుపట్టుకొని తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. చెట్టు పడడంతో గంట పాటు ఇరువైపుల రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పోలీసులు రంగప్రవేశం చేసి క్లియర్ చేశారు.

ఏఎన్‌ఎం కుటుంబాన్ని ఆదుకోవాలి



కాటారంలో ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, రెండో ఏఎన్‌ఎంలు

కాటారం: మహాముత్తారం మండలం రెండో ఏఎన్‌ఎంగా పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన చిడం ముత్తక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీశ్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రెండో ఏఎన్‌ఎంలు వర్షంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా రెండో ఏఎన్‌ఎంలుగా విధులు నిర్వర్తిస్తున్న వీరిని ప్రభుత్వాలు రెగ్యూలర్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్నా ఏఎన్‌ఎంల బ్రతుకులు మారడం లేదన్నారు. ముత్తక్క కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని సతీశ్ హెచ్చరించారు. అంతకముందు ముత్తక్క మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెండో ఏఎన్‌ఎంలు సరళ, శ్యామలత, పార్వతి, విజయ, సునీత, సుజాత, భారతి, సంధ్య, వెంకటమ్మ, స్వప్న, రజిత, పీహెచ్‌సీల్లో పని చేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే చర్యలు



వ్యాపార సముదాయాలను తనిఖీ చేస్తున్న సీటీఓ తిరుపతిరెడ్డి

ములుగు రూరల్: వ్యాపారులు లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే, జీఎస్టీ లైసెన్స్ లేకుండా ఉండడం చట్టరీత్యా నేరమని వాణిజ్యపన్నుల శాఖ ములుగు సర్కిల్ సీటీఓ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని వ్యాపార సముదాయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ లైసెన్స్‌ల జారీ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. వ్యాపారులు క్రయవిక్రయాలను తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. జీఎస్టీ లైసెన్స్ లేనివారు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏసీటీఓ నవీన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అన్వర్ పాల్గొన్నారు.

అత్యవసరమైతే తప్ప బయటకు రాకండి



ములుగు: బొగ్గుల వాగు వద్ద కొట్టుకువచ్చిన చెట్టును తీస్తున్న సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వరరావు

ములుగు: భారీ వర్షాల కారణంగా అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు కూడా బయటికి రావద్దని ములుగు సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వరావు సూచించారు. శనివారం మండల పరిధిలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని తెలుసుకొని సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవుల నుంచి వచ్చే చిన్నచిన్న వాగులు ఉప్పొంగి వేగంగా ప్రవహిస్తున్నందున మారుమూల ప్రాంతాల ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని సూచించారు. పశువులను మేపటానికి వెళ్లే స్థానికులు వాగులు దాటకుండా సురక్షిత ప్రదేశాల్లో పశువులను మేపుకోవాలన్నారు. ప్రస్తుతం బొగ్గుల వాగు, మేడివాగు, రాళ్లవాగులలో వరద నీరు చేరి క్రమంగా పెరుగుతుందన్నారు. ఎగువ ప్రాంతం నుంచి బొగ్గులవాగులో కొట్టుకొచ్చిన చెట్టు రాకపోకలకు అడ్డుగా మారడంతో స్వయంగా తీశారు. జాలర్లు చేపలు పట్టడానికి వెళ్లరాదని సూచించారు. నిరంతరాయ వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం కలిగే అవకాశం ఉందని , అత్యవసర కమ్యూనికేషన్ కోసం మొబైల్ ఫోన్‌లో ఫుల్‌ఛార్జ్ పెట్టుకోవాలని అన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అధికార యంత్రాంగం ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు.

వాజేడు: వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అలర్ట్‌గా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు రాణిమేకల రాంబాబు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. వాగులు, వంకలు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదం సంభవించే సమయం ఉన్నప్పుడు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సేవాదల్‌శ్ సభ్యులు సైతం సహాయ సహకారాలను అందిస్తారని వెల్లడించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(కె): అధిక వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృతగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ బండారి కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తిప్పాపురం పంచాయతీ పరిధిలోని పెంకవాగు ఉధృతిని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాల కారణంగా వాగులు, వంకలు అధిక ప్రవాహంలో ఉన్నాయని మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని, పశువుల కాపరులు వాగులు దాటకూడదని అన్నారు. ఆయనవెంట సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని రామప్ప చెరువులో చేపలు పట్టేందుకు మత్స్యకారులు వెళ్లొద్దని ఎస్సై జక్కుల సతీష్ సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాత్రిపూట విష పురుగులు కాటే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవైనా సమస్యలు ఎదురైతే పోలీసులను సంప్రదించాలని ఎస్సై పేర్కొన్నారు.



వెంకటాపురం(కె): గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ బండారి కుమార్

వీధుల్లో కుక్కల బెడద

● భయపడుతున్న ప్రజలు, వాహనదారులు



గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

మంగపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజు రోజుకు తీవ్రమవుతోంది. గుంపులు గుంపులుగా సంచరిస్తు దారి వెంట వెళ్లేవారిపై దాడి చేసేందుకు వెంబడిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నిత్యం వాహనాలపై వెళ్లే వారిని దాడి చేసేందుకు వాహనాల వెంట పరుగులు తీస్తున్నాయి. దీంతో పాఠశాల విద్యార్థులు, వాహనదారులు, పాదచారులు భయంతో వణికిపోతున్నారు. పలు గ్రామాల్లో కర్ర చేతిలో లేకుండా రోడ్డు వెంట వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లోని చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకులు, చేపల వ్యాపారులు కోళ్ల, మేకలు, చేపల వ్యర్థాలను నిత్యం జనసంచారంలో ఉండే ప్రధాన రోడ్ల వెంట ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారన్నారు. సంబంధిత మండల స్థాయి, గ్రామ పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి వ్యర్థాలను రోడ్డు వెంట పడేస్తున్న చికెన్, మటన్, చేపల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రుణమాఫీ చేసిన ప్రభుత్వంపై హర్షం

కాళేశ్వరం: తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ చేసిశు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా 2022 మే 6న వరంగల్ బహిరంగ సభలో కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్‌లో, 2023 సెప్టెంబర్ 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి విడతలో లక్షలోపు రుణమాఫీకి డబ్బులు విడుదల చేయడం శుభపరిణామం అన్నారు.


గంజాయి సేవిస్తున్న వ్యక్తుల అరెస్ట్



నిందితుల అరెస్ట్ చూపుతున్న సీఐ కుమార్

వాజేడు: గంజాయి సేవిస్తున్న ఐదుగురు మైనర్లతో కలిపి 8 మందిని అరెస్ట్ చేసినట్లు వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల మరిధిలోని చంద్రుపట్ల వద్ద కొంత మంది నిషేధిత గంజాయి సేవిస్తున్నారనే పక్కా సమాచారంతో శుక్రవారం పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ తన సిబ్బందితో అక్కడి వెళ్లారు. అనుమానాస్పదంగా కనిపించిన 8 మంది అక్కడి నుంచి పోలీసులను చూసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకుని వివరాలను సేకరించారు. ఇందులో ఐదుగురు మైనర్లు ఉన్నారు. మరో ముగ్గురు టేకులగూడేనికి చెందిన జవ్వ గణేష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కనుకునూరు గ్రామానికి చెందిన మారబోయిన శివరామకృష్ణ, దాట్ల శ్రావణ్ కుమార్ ఉన్నట్లు తెలిపారు. వీరి నుంచి 168 గ్రాముల గంజాయి, స్మార్ట్‌ఫోన్లు 7, కీప్యాడ్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లొద్దని గంజాయి లాంటి మత్తుపదార్థాల వైపు వెళ్లి జీవితాలను పాడు చేసుకోవద్దని సీఐ సూచించారు.

ఈ రోడ్డును మరిచారా ?



రోడ్డుపై నిలిచి ఉన్న నీటిలో నుంచి వెళ్తున్న కారు

మంగపేట: మండలంలోని ఏటూరునాగారం-బుర్గంపాడు ప్రధాన రోడ్డును సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు మర్చిపోయారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని మల్లూరు ఆర్టీసీ బస్ షెల్టర్ వద్ద ఏటూరునాగారం-బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై గత రెండు నెల నుంచి వర్షపు నీరు రెండు ఫీట్ల ఎత్తులో నిలిచి ఉంటున్నాయి. నిత్యం వివిధప్రాంతాల నుంచి వచ్చిపోయే ఆర్టీసీ బస్సులతో పాటు వందలాది ప్రైవేటు వాహనాల రద్దీతో ఉండే రోడ్డుపై వర్షపు నీరు నిలిచి ఉంటున్నా పట్టించుకోక పోవడంపై ప్రజలు సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై వచ్చిపోయే వాహనాలు నిలిచి ఉన్న వర్షపు నీటిలో నుంచి వెలుతుండటంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతోందని, బస్ షెల్టర్ వద్ద ఉండలేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా విషయంపై జిల్లా అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై నీరు నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వరద ప్రాంతాల్లోని గర్భిణులను తరలించాలి



ఆస్పత్రికి గర్భిణులను తరలిస్తున్న వైద్యాధికారులు

వెంకటాపురం(కె): వరద ముంపు ప్రాంతాల్లో ఉన్న గర్భిణులను వెంటనే ప్రాథమిక, సామాజిక ఆస్పత్రులకు తరలించాలని ఎదిర వైద్యాధికారిణి భవ్యశ్రీ తెలిపారు. శనివారం మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 9 మంది గర్భిణులను ఎదిర, వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆ రోగ్య పరిస్థితులపై ఆశ కార్యకర్తలతో ఇంటింటికి సర్వేలు చేయిస్తున్నట్లు వెల్ల డించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా డెలవరీలు అయ్యే విధంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.